Reg. No. 1118.

పదివర్త్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO — 314302 — Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Friday, 2-4-43 No. 2

బొంబాయి తీర్మానాన్ని కాంగ్రెసు ఉపసంహరించుకొనవలెను

అప్పుడే గాంధితో సంప్రదింపవలెనను కోరికపై ప్రభుత్వం ఆలోచించును

నాయకుల కోరికకు రాజప్రతినిధి ప్రత్యుత్తరం

నాయకుల విజ్ఞప్తి

గాంధిగారి ప్రకటన

ఉద్యమఫలితాలు

అల్లరులకు కాంగ్రెసు బాధ్యత

(2 పేజీ చూడుడు)

మాకోరిక అంగీకరించిన రాజప్రతినిధి ఉద్దేశం నెరవేరేది

—సి. ఆర్

వింత వ్యాఖ్యానం

ప్రభుత్వంవారి ముఖ్యోద్దేశం

ప్రజలలో ఆగ్రహం పెరిగినది

సమాధానము

విస్మార్హమైన సూచన

శత్రుసేనల ఉపసంహారం

ట్యూనిషియా ఖాళీ చేయబడునా?

రషియాలో పెద్ద యుద్ధమసంభవము

జర్మనుల శక్తి తగ్గినదని అమెరికా మంత్రి అభిప్రాయం

యూరోపులో రంగం

ఉత్తర ట్యూనీషియా

ఉద్దండమగు విమాన పోరాటములు

గేట్యు ప్రదేశములో

రామెలునకు ఆమెరికనుల వ్యక్తి

జాతీయ ప్రభుత్వము

అసెంబ్లీలో అభిశంసన తీర్మానము

అధ్యక్షుడు అనుమతి నియ్యలేదు

హోంమెంబరు ఆక్షేపణ

ఒక కొత్త రాజకీయవక్తం

ప్రకటన

శ్రీనగరకరు మద్రాసు, నెం. 85, [illegible] వ్యాపారం చేయుచున్న, [illegible] చెట్టి అండ్ కో, అను పేరుతో నడుపబడుచున్న [illegible] వ్యాపారము, పరస్పర [illegible] అంగీకారముతో 1943 సం॥ ఏప్రిల్ 1 వ తేదీనుండి ఎత్తివేయబడినది.

కె. చెల్లపిళ్ల చెట్టి,
కె. రంగనాథం చెట్టి,
ఎం. కేశావలం చెట్టి,
[illegible] వెంకట బేర పెరుమాళ్ల చెట్టి,
[illegible] చెల్లపిళ్ల చెట్టి అండ్ కో, భాగస్థులు.

అమ్మకము

[illegible] టీ, కాఫీ యెస్టేట్లు అమ్మకం [illegible] ఎం. ఇబ్రాహీం సేట్ [illegible] ఎ. పి. నెం. 64 ఆఫ్ 1939

[illegible], గుడలూరులోని కలియాస్ట్ [illegible] ఎస్టేట్లు, కలియాస్టు, [illegible] సుమారు 2,203 ఎకరాలు, [illegible] బ్యాంక్ లిమిటెడ్ [illegible], 1943 ఏప్రిల్ 29 గురువారము మధ్యాహ్నము 12 గంటలకు [illegible] అమ్మబడును.

[illegible] వివరములకు [illegible] అండ్ కో, [illegible] మద్రాసు వారి [illegible].

కావలెను

[illegible]

నోటీసు

[illegible]

ఏ. ఆర్. ఎన్. రావు,
[illegible]

ఏ. ఎస్. దామోదరం,
[illegible]

[illegible]

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఫాల్గుణ బ॥ చతుర్దశి 1943 సం॥ ఏప్రిల్ 3 శనివారం

[illegible] రా 8-30 వర్జ్యం రా 5-49 ను.

అమావాస్య ఏప్రిల్ 4 ఆదివారం

[illegible] రా 3-48 [illegible] 46 వర్జ్యం శేషం 7-20 ఠ.



ఆంధ్రపత్రిక

చిత్రభాను సం॥ ఫాల్గుణ బ॥ ద్వాదశి శుక్రవారము

వితండవాదం

'భారత రాజకీయ పక్షాలతో సమాధానానికి రావడం ప్రభుత్వం వారికి సుతరాం యిష్టంలేదని రాజప్రతినిధి సమాధానంవల్ల తేలిన విషయం. ప్రభుత్వం వారికి సమాధానం యిష్టంలేదు సరిగదా, కాంగ్రెసువారినే కాకుండా, కాంగ్రెసు అంటే అభిమానం గలవారందరినీ అవమానం పాలుచేయడమే ప్రభుత్వంవారి వుద్దేశంగా కనిపిస్తుంది. రాజప్రతినిధి జవాబుకు నా కింతకంటె వేరే అర్థం తోచడంలేదు.' రాజప్రతినిధి వద్దకు రాయబారం వెళ్లి కలిసిన శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఢిల్లీపత్రికా ప్రతినిధుల సమావేశంలో పై అభిప్రాయాన్ని వెల్లడించారు. నాయకుల రాయబారానికి రాజప్రతినిధి విధించిన షరతులను బట్టిగాని, నాయకులు చేసిన విజ్ఞప్తికి రాజప్రతినిధి యిచ్చిన విపులమైన సమాధానం వల్లగాని, శ్రీమాన్ రాజగోపాలాచార్యులుగారు ప్రకటించిన అభిప్రాయం తప్ప మరొకటి తట్టటానికి వీలులేదు. నాయకులకోరికను నిరాకరించేందుకై రాజప్రతినిధి సూచించిన కారణాలేవీ సహేతుకమైనవి కావు. ఇంతకూ నాయకులు కోరిందల్లా ఏమనీ? నిర్బంధంలో వున్న గాంధిమహాత్ముడితో తాము సంప్రదించటానికి అనుమతించవలసిందని. ఇందుకు రాజప్రతినిధి తెలిపిన ఆక్షేపణ ఏమనీ? నాయకుల సమావేశంలో ముస్లింలీగు ప్రాతినిధ్యం గానీ, నిమ్నజాతుల ప్రాతినిధ్యం గానీ, స్వదేశ సంస్థానాధీశుల ప్రాతినిధ్యంగాని లేదని. మైనారిటీ సమస్యా పరిష్కారంకాదు, జాతీయ ప్రభుత్వ సంస్థాపనగాదు, భావి భారత రాజ్యాంగ నిర్మాణమూ గాదు, ప్రజలకూ ప్రభుత్వానికీ రాజీకుదిర్చే వుద్దేశంతో కాంగ్రెసు నాయకుడితో చర్చించేటందుకు కూడా సంఘ ప్రాతినిధ్యమూ, వర్గ ప్రాతినిధ్యమూ, సంస్థాన ప్రాతినిధ్యమూ ఈ సమస్తం వుండవలసిందే! రాజకీయంగా వీరంతా భిన్నమతస్థులని అందరికీ తెలిసిన విషయమే. వీరందరిలోనూ సామరస్యం పొసగింది దేశంలో సొంతమైన ప్రజాపరిపాలనను స్థాపించేందుకు సాధనాలను ఆలోచించటానికే గదా నాయకులిప్పుడు గాంధిగారితో సంప్రదించ తలపెట్టింది! గాంధిగారితో సంభాషించవలసే వీరందరి అభిప్రాయాలు ఏకమవటం సాధ్యమా? అందరూ ఏకీభవిస్తేనే గాని గాంధిగారితో మాట్లాడ రాదని వాదించడం వితండవాదంగా లేదూ?

ఆగస్టునెల మొదలు దేశంలో జరిగిన దౌర్జన్యాన్ని గాంధిగారు ఖండించలేదన్నది మరొక కారణం. ఒకవ్వేళ గాంధిజీ దౌర్జన్యాన్ని ఆమోదించారా? సెప్టెంబరునెలలో రాజప్రతినిధికి రాసిన లేఖలో గాంధిజీ దౌర్జన్యాన్ని నిరసించి వుండలేదా? కాంగ్రెసు [illegible] తీర్మానం అహింసాత్మకమైనప్పుడు దానికి అపార్థాన్ని కల్పించి, ఆతీర్మానాన్ని ఉపసంహరించుకొమ్మనటానికి పట్టుబట్టడం ఏమి న్యాయము? కాంగ్రెసునాయకులను నిర్బంధంలో వుంచి, వారిపరోక్షంలో జరిగిన అల్లరుల బాధ్యతనంతా కాంగ్రెసు నెత్తిపైబెట్టి, అపరాధులెవ్వరో విచారించకుండగనే అల్లరులను ఖండించమని కోరటం ఆశ్చర్యంగాలేదా? అల్లరులను గురించి కాంగ్రెసువారు తమ అభిప్రాయాన్ని ప్రకటించటానికైనా గాంధిజీయున్నూ, తదితర కాంగ్రెసు నాయకులున్నూ కలిసి సంప్రదించడం అవసరంకాదా? పైగా, ఉపవాససందర్భంలో మహాత్ముడితో అంతరంగికంగా సంభాషించి, వారిఅభిమతం తెలుసుకోటానికి అవకాశం కలిగిన నాయకులిద్దరు ముగ్గురు గాంధిజీ ఈ అల్లరులనేమాత్రం అంగీకరించడంలేదని స్పష్టం చెయ్యలేదా? ఆ ధైర్యం చేతనేగదా ఇప్పడీ రాయబారం సాధ్యమైనది? ఇవన్నిటికీ గాంధిజీగాని, కాంగ్రెసుగాని మారలేదని రాజప్రతినిధి వాదించడం కాంగ్రెసును అవమానించడం తప్ప మరేమిటి?

జాతీయ ప్రభుత్వ సంస్థాపన అవసరమేనని రాజప్రతినిధి త్రికరణ శుద్ధిగా తలంచే పక్షంలో, గాంధిజీ యొక్కగాని, కాంగ్రెసు యొక్కగాని సహకారం లేకుండా ఈ దేశంలో జాతీయ ప్రభుత్వం స్థాపన కాగలదని రాజప్రతినిధి విశ్వాసమా? భారత రాజకీయ పక్షాలన్నిటిలోకీ కాంగ్రెసు ప్రథమస్థానం ఆక్రమించివున్న సంగతిని ప్రభుత్వం వారు మాత్రం కాదనగలరా? ప్రస్తుతం కాంగ్రెసు నాయకుడైన గాంధిగారితో ఈ విషయమై సంప్రదించి, జాతీయ ప్రభుత్వస్థాపనకు వారి సహాయం అపేక్షించడంలో ఆక్షేపణ ఏమున్నది? దీనిని 'ఒక్క వ్యక్తియొక్క అభిప్రాయం [illegible] ప్రభుత్వాన్ని స్థాపించడం' అనడం పనిలేని అపార్థాలు కల్పించడం కాదా?

ఈ దేశంలో తాము రాజప్రతినిధిగా వున్నంతకాలం వివిధ పక్షాల వారికీ సామరస్యం కుదర్చటానికి ప్రయత్నించామనీ, భారత ప్రజాశయాలయెడల సానుభూతి కనుబరచామనీ రాజప్రతినిధిగారు ప్రకటించారు. లిన్ లిత్ గో ప్రభువుగారికి చల్లని మాటలకు లోటులేదు. సానుభూతికేం? పుష్కలంగా, కుండలతో కుమ్మరించగలరు. కాని ఆ సానుభూతి నోటిమాటలవరకే గాని, మాటలను దాటిపోలేదు సమయం వచ్చినప్పుడల్లా లిన్ లిత్ గో ప్రభువు మృదువైన మాటలతోబాటు కఠినమైన హృదయంగలవాడని వెల్లడిచేసుకున్నాడు. ఇందుకు ప్రభువుగారిని ననవలసిన పనిలేదు. ఆంగ్లజాతి నాశ్రయించి వుండే సామ్రాజ్యతత్వమే దీనికి మూలకారణం.

పేదప్రజల అలజడి

రాయలసీమయందు, అందు ముఖ్యముగ కర్నూలునందు ప్రజలు ఆహార ధాన్యములు లభింపక పడుచున్న అవస్థలు అధికారుల కిదివరకే తెలిసి యుండవలెను. కర్నూలు పండలి ప్రజ లీవిషయమై స్థానికాధికారులకు చాలరోజులుగ విన్నవించుండిరి. కాని, అధికారు లీవిషయము నవ్వింతవరకును యెట్టి యేర్పాటులు గావించకపోవుట విచిత్రము. అధికారులు సకాలమున, ఆహారపదార్థముల దెప్పించి ప్రజలకందుబాటు చేసిన యెడల మొన్న తీదినమున, కర్నూలునందట్టి లూటీలు జరిగియుండెడివి గావు. వానిని సణచుటకు లాఠీ చార్జీలకు దిగవలసి వచ్చెడిది గాదు.

ఇట్టి అల్లరులు జరిగినది ఒక్క కర్నూలు పట్టణమందే నైనను, ఇతర ప్రాంతములయందలి పరిస్థితులు కూడ ఇంతకంటె ఏమాత్రము ఆశావహముగ లేవు. ఆహారధాన్యముల ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. జగుమతి సౌకర్యములు లేకయు, హెచ్చులాభముల ఆశచే వర్తకులు కొందరు సరకును దాచుయుండుటవలనను, చాలప్రాంతములలో అధిక ధరలకైనను సరకు లభించుటలేదు. అట్టి ప్రదేశములలో ఆహారధాన్యముల డిపోలను నెలకొల్పి, పేద ప్రజలకైనను న్యాయమగు ధరలకు సరకును విక్రయించుటకు అధికారు లేర్పాటులు గావింపవలసి యున్నది. కాని, అట్టి ప్రయత్నము లింకను యెక్కడను గనుపింపవు సరిగదా, ఆహారధాన్యముల ధరల కంట్రోలు విషయమైనను అధికారుల ఆలోచన యెందున్నటుల గనుపింపదు. మదరాసు ప్రభుత్వపు అడ్వైజరగు సర్ బార్డ్ బోగ్ గారు గుంటూరునందు ప్రసంగించుచు, ఈరాష్ట్రమున ధరలిదివరకు కంటె హెచ్చినను, ఇతర రాష్ట్రములలో వలె నంతగ పెరుగ లేదనిరి. దీనినిబట్టి ఆహారధాన్యముల ధరలకు కంట్రోలు నేర్పరుపవలసిన సమయ మింకను రాలేదని యే ప్రభుత్వమువారు భావించుచున్నట్లు స్పష్టమగును. ఈ విషయమున భిన్నాభిప్రాయముల కవకాశముండ వచ్చును.

కాని నేటి ధరలు, నెలసరి ఆదాయములు గల మధ్య తరగతి ప్రజలకు గూడ దుస్సహముగ నున్నవను విషయము నెల్లరు సంగీకరింపక తప్పదు. అట్టిచో పేదలగు పాటకజన బాహుళ్యపు స్థితి యెటు లుండునో ప్రభుత్వమువారూహించుకొనవలసిన లేదు. పరిస్థితు లింకను దుర్భరముగాక పూర్వమే ప్రభుత్వమువా రీవిషయమై యేదో యొక నిశ్చయమునకు వచ్చుటవసరము. ఈలోపున పాటకజనులకైనను పట్టణములలో ఆహారధాన్యముల డిపోలను నెలకొల్పి న్యాయమగు ధరలకు విక్రయించుటకు ప్రభుత్వమువారు నిరాలస్యముగ నేర్పాటు లొనర్చెదరని ఆశించెదము.

రాజప్రతినిధి కార్యవర్గం

క్రొత్త నియమకాలు గూర్చి ఊహాలు

(మా ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లి, ఏప్రిలు 1:— ఇప్పుడు లండనులో యుద్ధమంత్రివర్గంలో భారత ప్రభుత్వ ప్రతినిధిగావున్న సర్ సీ రామస్వామి మొదలియారుగారిని మళ్ళీ రాజప్రతినిధి కార్యసంఘంలో వాణిజ్యశాఖా సభ్యుడుగా నియమిస్తారు. సర్ ఫిరోజ్ ఖాన్ నూనుగారిని రామస్వామిగారి స్థానంలో యుద్ధమంత్రి వర్గంలో నియమిస్తారు. అని కొందరంటున్నారు. బొంబాయి వాస్తవ్యుడు సర్ హోమీ మోడీ గారిని రాజప్రతినిధి కార్యసంఘంలో [illegible] సప్లయిశాఖలో అధికారిగా నియమిస్తారని మరికొందరంటున్నారు. సర్ సుల్తాను అహమదు గారు లండను వెళ్లేయెడల రాజప్రతినిధి కార్యసంఘంలో సర్ సుల్తానుగారి స్థానంలో [illegible] ముస్లింస్థానంలో సర్ అజీజుల్ హుక్ గారిని నియమిస్తారని కూడా కొందరంటున్నారు.

హిందూమహాసభ నాయకులలో డజునా దాసు మహతా, ఎం. ఆర్. జెకరు, ఖపర్డీ గార్లలో కనీసం ఒకరైనా రాజప్రతినిధి కార్యసంఘంలో సభ్యులుగా నియమింపబడవలసిందని హిందూమహాసభపార్టీవారు గట్టి పట్టుబట్టుతున్నారని కూడా తెలిసింది.

మాకు హక్ గారి పట్ల పూర్తి విశ్వాసమున్నది

ప్రొగ్రెసివు పార్టీవారి మహజరు

కలకత్తా, ఏప్రిలు 1:— బెంగాలు అసెంబ్లీ సభలోని ప్రోగ్రెసివు కోయలిషను పార్టీకి చెందిన 107 మంది సభ్యులు ఫజ్లుల్ హక్కు గారియందు తమకు సంపూర్ణ గౌరవవిశ్వాస మున్నదని తెలియజేయుచు వారి ప్రధానమంత్రిత్వముతో ఏర్పడిన బెంగాలు మంత్రివర్గము నేర్పడిన ఆ మంత్రివర్గానికి తోడ్పడి తాము సిద్ధముగనున్నట్లు ఒక విజ్ఞప్తిని బెంగాలు గవర్నరుకు అందజేయుటకై ఫజ్లుల్ హక్కుగారికి యిచ్చిరి.

మంత్రుల రాజీనామాలు

నవాబ్ [illegible] బహదూర్, [illegible] ఖాను, ఖానుబహదూరు అబ్దుల్ కరీము, ఓ. యస్. [illegible], ఖానబహాదూరు [illegible] అలీఖాను, మంత్రిణా అహమ్మద్, శ్రీ ఉపేంద్రనాథబర్మనుగార్లు తమ మంత్రిపదవులకు రాజీనామాలనిచ్చిరి. వీరి రాజీనామాలను బెంగాలు గవర్నరుగారు ఆమోదించరని మార్చి 31 వ తేదీ గల కలకత్తా గెజెటులో ప్రకటింపబడెను. ప్రధానమంత్రియగు ఫజ్లుల్ హక్కుగారు రాజీనామా మార్చి 29 నే అంగీకరింపబడినట్లు ప్రకటింపబడెను.

బడ్జెటు ఆమోదము

బెంగాలు రాష్ట్రములో మంత్రులు రాజీనామా నిచ్చినతోడనే ఇండియా ఆక్టులోని 93 వ సెక్షను ప్రకారము బెంగాలు గవర్నరు [illegible] 1943-44 [illegible] ప్రకటించెను.

ఎగువసభా సమావేశము

[illegible]

ఫజ్లుల్ హక్కుగారి ప్రకటన

[illegible]

మూడు ముఖ్య సమస్యలు

[illegible]

గాంధీజీ ఆరోగ్యం

డాక్టరు గజ్జరు పరీక్ష

[illegible]

రాజప్రతినిధి ప్రత్యుత్తరం

(1 వ పేజీ తరువాయి)

గాంధీ లేఖలో తెలిపిన సారాంశము

[illegible]

'నేను బాధ్యత నిర్వహింపవలెను'

[illegible]

ఈ విషయమై మరల విచారింపుటకు షరతులు

[illegible]

జాతీయ ప్రభుత్వము

[illegible]

స్థానిక వార్తలు

దాక పోకలు

మదరాసు, ఏప్రిలు 2:— [illegible]

ఎ. ఆర్. పి. సంచారదళం

[illegible]

పంటల అభివృద్ధి ప్రచార సంఘం

[illegible], ఏప్రిల్ 2:— పంటల అభివృద్ధి ప్రచారంకోసం ప్రభుత్వం [illegible] రాష్ట్రీయ సంఘాన్ని నియమించదలచినట్లు నిశ్చయించారు. ఇదివరకున్న వ్యవసాయ - ఇండ్రీయము బోర్డు సభ్యులు, సహకార శాఖ రిజిస్ట్రారు, యుద్ధ ప్రచార శాఖాధికారి, ఈ రాష్ట్రీయ సంఘంలో సభ్యులుగా వుంటారు, [illegible] శాఖాధికారి కార్యదర్శి, ఇదే విధంగా జిల్లాలలో, జిల్లా కలెక్టరుల అధ్యక్షతక్రింద, మరికొందరుద్యోగులతో, జిల్లా సంఘము లేర్పరుపబడును.

ఈ సంఘాలు 1. పంటలను అభివృద్ధి చేయవలెనని 2 [illegible] ప్రజలలో ప్రచారం చేస్తాయి.

ఉద్యోగుల మార్పులు

[illegible]

కర్నూలులో అరెస్టులు

[illegible]

కర్నూలు పోలీసు అనంతరము

వర్తకులకు/కలెక్టరు హెచ్చరిక

కర్నూలు, ఏప్రిలు 1.—

[illegible]

ఆరెస్టులు

[illegible]

కలెక్టరు ఆర్డరు

[illegible] (స్వ. వి.)

రెడ్డిపాలెం దేవాలయానికి విరాళాలు

[illegible], మార్చి 30.—

[illegible] రూ. 2000/- [illegible] రూ. 2000/- [illegible] 22 సంవత్సరముల [illegible]

(స్వ. వి.)

గుంటూరులో కలరా

గుంటూరు, మార్చి 31.—

[illegible] (స్వ. వి.)

సంపాదక లేఖ :

పత్రికా ప్రతినిధులపై ప్రభుత్వం దాడి

ఆంధ్రపత్రికా సంపాదకులకు!

అయ్యా,

[illegible]

[illegible] వాసుదేవరావు.

[illegible]

చిత్తూరుకు బియ్యం నష్టయి

జిల్లా ఆర్థిక సంఘ తీర్మానాలు

చిత్తూరు, మార్చి 30 —

[illegible]

తీర్మానాలు

[illegible] (స్వ. వి.)

చిత్తూరులో నీటికరువు

చిత్తూరు, ఏప్రిలు 1 —

[illegible]

ఆంధ్రదేశానికి అమూల్యమైన కానుక

అనమాన రచయితలయిన

శ్రీశ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి

ఆత్మబలి (నవల)

ఈ 4 వ తేదీనుంచీ ఆంధ్రవార పత్రికలో

వరుసగా ప్రచురణ అవుతుంది

[illegible] (స్వ. వి.)

బియ్యం ఎగుమతి నిషేధింపవలెను

బరంపురం మ్యునిసిపల్ కౌన్సిలు తీర్మానం

బరంపురం, మార్చి 30:—

[illegible]

కర్నూలు జిల్లాబోర్డు

ఆయుర్వేద వైద్యశాలల పునరుద్ధరణ

కర్నూలు, మార్చి 31 —

[illegible] 24 [illegible] 18 [illegible]

ధాన్యం నష్టయి

[illegible]

ఆయుర్వేద వైద్యశాలల పునరుద్ధరణ

[illegible] 1-4-43 [illegible] 12-8-12 [illegible] 479-8-0.

[illegible]

సైపెండులు:

[illegible] 12 [illegible] 10 [illegible]

[illegible] (స్వ. వి.)

ఎరువుల ధరను కంట్రోల్ చేయాలి!

అప్పుడుగాని అధికోత్పత్తి ఉద్యమం విజయం పొందదు

[illegible]

రైల్వే రవాణా అసౌకర్యాలు

[illegible]

ధరలు విపరీతంగా పెరిగినవి

[illegible] 18-0-0 [illegible] 28-0-0 [illegible]

కేవలం ధరవరలయందల్ల లాభదాయకం

[illegible]

గుంటూరులో అగ్నిప్రమాదము

గుంటూరు, మార్చి 31:—

[illegible] (స్వ. వి.)

కృతిపఠనోత్సవము

[illegible], మార్చి 3 —

[illegible]

బాంధూపూరు

మార్చి 27 [illegible]

[illegible] (స్వ. వి.)

ఆయకట్టులో చేరని భూములకు పెనాల్టీలు

ఆహార అధికోత్పత్తికి ఆటంకాలు

[illegible], మార్చి 27:—

[illegible] (ఓ.వి.)

ఈ వారపు చిత్రాలు!

జెల్లింగ్టన్—"[illegible]"	(తెలుగు)
[illegible]—"[illegible]"	(తెలుగు)
[illegible] సెంట్రల్—"[illegible]"	(తెలుగు)
ప్రభాత్—"[illegible]"	(అరవం)
ఆర్. కె.—"[illegible]"	(అరవం)
[illegible]—"[illegible]"	(అరవం)
సరస్వతి—"[illegible]"	(అరవము)
స్టార్—"[illegible]"	(హిందీ)
[illegible]—"[illegible]"	(హిందీ)
[illegible]—"[illegible]"	(హిందీ)
[illegible]—"[illegible]"	(హిందీ)
[illegible]—"[illegible]"	(హిందీ)

[illegible]—"The story of the Vatican"

[illegible]—"Ghost of frankenstein."

[illegible]—"One million B. C."

[illegible]—"Orchestra wives"

[illegible]—"Son of montecristo"

[illegible]

[illegible] (స్వ. వి.)

రైల్వే రాకపోకలు

సౌత్ ఇండియన్ రైల్వే / యం. యస్. యం. రైల్వే

[illegible]	సా. 5 30	ఉ. 8 20
[illegible] ఎక్స్‌ప్రెస్	ఉ. 7 40	రా 7 35
[illegible]	రా 7 40	ఉ. 13 10
[illegible]	ఉ. 8 50	రా. 7 15
[illegible]	సా 6 35	ఉ. 6 40
,, ఎక్స్‌ప్రెస్	ఉ. 7 30	సా 7 20
[illegible]	—	ఉ. 9 20
[illegible]	రా. 8 15	ఉ. 5 30
[illegible] ఎక్స్‌ప్రెస్	మ. 10 35	మ. 4 40
[illegible]	ఉ. 6 0	రా. 10 0
[illegible]	రా 9 5	ఉ. 6 [illegible]
[illegible]	సా. 5 30.	—

యస్. ఐ. రైల్వే సెంట్రల్

[illegible] ఎక్స్‌ప్రెస్	రా 9 0	ఉ. 6 55
[illegible] ఎక్స్‌ప్రెస్	రా 7 10	ఉ. 7 15

ఎగ్మూరు

[illegible]

భారత అసెంబ్లీ:

ఢిల్లీ యూనివర్సిటీ చట్టం

సవరణబిల్లును పరిశీలించు సెలక్టు కమిటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:— ముసాయిదా తయారుచేయబడిన ఢిల్లీ యూనివర్సిటీ చట్టపు సవరణ బిల్లును, సెలక్టుకమిటీ కంపవలెనని సెంట్రలు అసెంబ్లీ 37-22 ఓట్లతో అంగీకరించెను. బిల్లును ప్రజాభిప్రాయానికి పంపాలని శ్రీ లాల్చంద్ నవల్రాయిగారు ఆంతకుముందు ప్రతిపాదన 36-26 ఓట్లచే నిరాకరింపబడెను.

భారతరక్షణ ప్రథమ కర్తవ్యం

—(*)—

స్వాతంత్ర్యహోదా నిచ్చుట రెండో విషయం

కామన్సు సభలో చర్చపై లండను పత్రికల వ్యాఖ్యలు

ఉద్యోగాలకు రాజీనామాలు

రాజకీయాలలో నీతిధైర్యం ప్రకటించిన ప్రముఖులు

శ్రీనివాసశాస్త్రి ప్రసంగం

మదరాసు, మార్చి 31:— రైట్ ఆనరబుల్ వి. శ్రీనివాసశాస్త్రి గారు నిన్న సాయంకాలం ఇండియా సంఘమునందు రాజకీయాలలో నీతిధైర్యం గూర్చి ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

మదరాసు ప్రముఖుల రాజీనామాలు

నాగపూరు ఆర్టికలు

డెయిలీ హెరాల్డు పత్రిక

డెయిలీ మెయిలు పత్రిక

వార్తా పత్రికలు

కాంగ్రెసు నాయకులకు తెలిపారా?

మద్రాసులో వశౌనానంద స్వామి

ఆంధ్రదేశ వార్తలు

విశాఖపట్నం

మార్చి 29.—శ్రీ మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవ సందర్భమున నిన్న సాయంత్రం ఈ పట్టణమున ... శ్రీ ... రత్నంగారి అధ్యక్షతను ఒక్క బహిరంగసభ జరుపబడెను. ... (స్వ. వి.)

నిడుప్రోలు

కర్నూలు

కడప

ఉద్యోగుల మార్పులు

మదరాసు, ఏప్రిల్ 2:— ...

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, ఏప్రిల్ 2:—

జపాను పట్టుబడి కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు. అ. పై.
54/2 నిప్పాన్ చలవరకం	37-0-0
జపాను రేయాన్ నూలు (సింగిలు)	
(10 పౌనుల కట్ట) 150 (ఏ)	స్టాకులేదు
(150 నెం. 1) కోటి	,,
2/150 స్టాక్ ఎలిఫెంటు (10 పౌనులు)	
జపాను రేయాన్ నూలు	స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	24-0-0
40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదరంగు	21-8-0
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	30-0-0
80 నెం (5 పౌనులు)	31-8-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	33-4-0
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	28-4-0
40 నెం రంగవిలాస్ (10 పౌ)	స్టాకులేదు
40 నెం కామధేను (10 పౌను)	42-12-0
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	30-8-0
60 నెం కొచ్చి	30-0-0
60 నెం ఇతర రకాలు (5 పౌ)	27-4-0
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	28-9-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	స్టాకులేదు
80 నెం.	33-8-0
100 నెం. పయనీరు ,,	స్టాకులేదు
,, ఇతర రకాలు ,,	,,
28 నెం (10 పౌ)	31-8-0
30 నెం ,,	33-8-0
32 నెం ,,	33-8-0

విదేశ ధరలు

లండను వెండి బంగారు

లండను, ఏప్రిల్ 1:—

	కడపటి ధర	పేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
బొంబాయి బంగారు తు.	8-8-0	8-8-0

లండన్ సెక్యూరిటీలు

లండను, ఏప్రిల్ 1:—

	జనుకటి ధర	నేటిధర
ఇంగ్లీషు సెక్యూరిటీలు (ఇంగాట్సు)		
,, ,, పా	261¼	261¼
మునిసిపల్ డిబెంచరులు		
(యస్. ఐ. బి. బొంబాయి) పా	25½	25½

లండను మారకము

లండను, ఏప్రిల్ 1:—

కంపెనీలు	కడపటి ధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.03¼	4.03¼
,, మాడ్రిడ్	40.5	40.5
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, బరన్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కా)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

లండను ధాన్యాలు

లండన్, ఏప్రిల్ 1:—

	జనుకటిధర	నేటిధర
అవిసెంజలు బొంబాయి (లండన్)		
టన్ను 1-కి మార్చి-ఏప్రిల్	ఏప్రి.-మే	
,, ,, నామకం పా	30-0-0	30-0-0
అవిసెంజలు కలకత్తా టన్ను 1-కి		
మార్చి-ఏప్రిల్	26-0-0	26-0-0
కుసుమ ధాన్యం ,,	27-12-0	28-0-0
వేరుసెనగ గింజలు		
,, బొంబాయి	36-0-0	36-0-0
,, కలకత్తా	35-0-0	35-10-0
కోరమాండలు వేరుసెనగపప్పు		
మరకలో ఒలిచింది టన్ను 1-కి		
పశ్చిమ కోస్తావరకు పా	36-0-0	38-0-0
తూర్పు కోస్తావరకు పా	36-0-0	38-0-0
అవిసెనూనె లండన్ మార్కెటు		
అవిసెనూనె (సముద్రమార్గం)		
(లండన్ హాంగ్కాంగ్ నెయిలు)	46/6	46/6

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఏప్రిల్ 2:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
కొత్తరకం పెసిఫొంప్పు ఆఫీసురకం	
,, ,, ,,	81-8-0 82-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు కలది 1-కి పెల చెక్కురకం	స్టాకులేదు
ఎక్స్‌పెల్లర్	166-0-0
కొంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	18-0-9
ఆముదము (మిల్ డెలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-కి రకం	200-0-0

చక్కెర

కాన్పూరు	42-1-9	43-11-6

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఏప్రిల్ 2.— 1-0 గం

సవరను 1-కి	(టోకు ధర)	50-14-0
సవరను 1-కి	(చిల్లర ధర)	51-2-0
పెట్టి బంగారు	(తులం)	71-8-0
కొల్లు మూసా తులము 1-కి		71-0-0
సీమవెండి తులము 100-కి (కడ్డి)		111-12-0
వెండి తులం	1-కి	1-2-0

రాజంపేట పాఠకులకు మనవి

ఇదివరలో రాజంపేటలో మా పత్రికలకు న్యూస్ వెండరుగానున్న షేక్ దస్తగిరి సాహెబుగారు 1-4-43 నుండి న్యూస్ వెండరుగా నుండరు. కనుక ఆ ప్రదేశములోని పాఠకులు తమ చందాలను నేరుగా మాకే పంపి పత్రికలు తెప్పించుకొనగోరెదము.

ఒంగోలు పాఠకులకు మనవి

ఒంగోలు, మరియు పరిసర గ్రామాలలో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ చిప్పకుల లక్ష్మీనారాయణగారి స్థానే శ్రీ జొన్నలగడ్డ కృష్ణమూర్తి గారిని 1-4-43 నుండి మా న్యూస్ వెండరుగా నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras